14-1-45.

సర్కారుల చరిత్ర—7

రంపపితూరీ

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

పోలవరం జమీందారీవిషయంలో ఆకుటుంబంలో తగాదాలు వచ్చినవి. పోలవరము గూటాల కొత్తపల్లి అనే మూడు జమీందారీలనూ పెద్ద అన్నగారైన మంగపతిదేవుగారికింద వుంచారు. దీనిని గురించి తగాదా పెట్టిన ఆయన చిన్నతమ్ముడు విజయగోపాలదేవును విచారణపూర్తి అయ్యేవరకూ మచిలీపట్నంలో నిర్బంధించివుంచారు. ఈస్థితిలో మంగపతిదేవుగారు జమీందారీ లెక్కలను చూపించకుండాను బకాయి చెల్లించకుండాను వుపేక్షించాడు. అందువల్ల మంగపతిదేవును పట్టుకోవలసినదని రివిన్యూబోర్డువారు వుత్తర్వుచేశారు. మంగపతిదేవుదుశ్చర్యలనుగురించి వ్రాస్తూ జమీందారీలో గూటాలప్రాంతాన్ని మళ్లీ అతని తమ్మునికివ్వడానికి కలెక్టరు పైవారికి వ్రాశాడుగాని డైరక్టర్లు దీనికి ఒప్పుకోలేదు. రివిన్యూబోర్డువారు మంగపతిదేవు తమ్ముణ్ణి వదిలిపెట్టవచ్చునన్నారుగాని అతణ్ణి పోలవరానికి దూరంలో వుండేటట్లు చూస్తున్నారు. అంతట అతణ్ణి రాజమహేంద్రవరంలో వుండమన్నారు. నెలకి 100 వరహాల పింఛను ఇచ్చారు.

మంగపతిదేవుగారి వ్యవహారం బాగాలేదు. అతడుచేసిన వాగ్దానంప్రకారము బకాయి చెల్లించలేదు. అందువల్ల అతనిని వెంటనే పట్టుకోవలసినదనిన్నీ భూములమీద పంటను జప్తుచేయవలసినదనిన్నీ బోర్డువారు కలెక్టరుకు వుత్తర్వుచేశారు. ఈ వుత్తర్వులు రాగానే మంగపతిదేవు తనను వదలిపెడితే 16000 వరహాలు చెల్లించి తాను ఎక్కడికీ పారిపోకుండా పూచీకత్తు నిచ్చి బకాయి రెండేళ్లలో చెల్లిస్తానన్నాడు. కంపెనీవారిందుకు ఒప్పుకున్నారు.

ఈస్థితిలో మంగపతిదేవుగారితమ్ముడు విజయగోపాలదేవుగారు రాజమహేంద్రవరంనుంచి పరారిఅయి మన్యంలో రంపకి పారిపోయి పోలవరానికిపైన గోదావరికి అవతలఒడ్డునవున్న లింగారెడ్డి అనే కొండరాజ్యంలో దాక్కొన్నారు. విజయగోపాలదేవుగారిని కొందరు గ్రామస్థులు పితూరీ చేయవలసినదని ప్రోత్సహించగా మొదట చెయ్యలేదుగాని లింగారెడ్డిన్నీ కలిదిండి తిమ్మరాజుగారున్నూ మెల్లగా అతన్ని ప్రోత్సహించి అందరూ కలసి పోలవరం జమీందారీలో రెండుగ్రామాలను కొల్లగొట్టారు.

అంతట ఈ పితూరీని సాకుగా పెట్టుకొని మంగపతిదేవుగారు తన బకాయిని చెల్లించకుండా వుండడానికి ప్రయత్నించాడుగాని కంపెనీవారు కఠినంగా మందలించగా బాకీయిస్తానని పైకి చెప్పుతూనే కాలహరణం చేశాడు. ఈ సందులో మంగపతిదేవుగారు నిజాంరాజ్యానికి పారిపోయి మళ్లీకొన్నాళ్లకు తిరిగివచ్చారు. 1800 సంవత్సరం ఆగస్టు 11 వ తేదీన కంపెనీసైన్యాలు మళ్లీ జమీందారును పట్టుకోవడానికి బైలుదేరినవి. దారిలో లింగారెడ్డిగారి గ్రామాలను నాశనం చేశారు. రంపగ్రామాలవారు తిరుగబడకుండా కొత్తపల్లెలో ఒక సైనికదళం వుంచారు. రంపపితూరీదార్లలో ప్రముఖుడైన "పండుదొర" కంపెనీవారిసైన్యాలమీదికి వచ్చి పోలవరానికి అవతల వారిదారిని అరికట్టాడు. ఈలోపుగా విజయగోపాలదేవుగారు రేకపల్లినుంచి వచ్చి కంపెనీవారికి లోబడ్డారు. మంగపతిదేవుగారు తనతో వుత్తరప్రత్యుత్తరాలు జరిపి పితూరీకి ప్రోత్సహించినట్లు ఒప్పుకొన్నారు. మంగపతిదేవుగారి యింకొక తమ్ముడైన రెడ్డినరసింహదేవుగారిని కంపెనీసైన్యాలు పట్టుకున్నవి. అంతట పోలవరం జమీందారీభూములకు 42698 వరహాలకు శిస్తు నిర్ణయంచేశారు. ఎస్టేటును లక్ష్మీనారాయణదేవుగారనే దూరపుబంధువుకిచ్చారు.

శాశ్వతఫైసలా

1802-3 మధ్య శాశ్వత ఫైసలాజరిగి జమీందారులు చెల్లించవలసిన పేష్కషును నిర్ణయిస్తూ వారికి సనదులివ్వబడినవి. కంపెనీ గవర్నమెంటు భూములనుకూడా 1000-5000 వరహాలు వచ్చే భాగాలుగా విభజించి గుత్తకిచ్చేవారు. శాశ్వతఫైసలాచేసిన తరువాత 10 సంవత్సరాలదాకా కలెక్టర్ల స్వంత అజమాయిషీ కింద వుండే భూములు లేవుగాని తరువాత యిజారాదార్లు సరిగా సొమ్ము యివ్వనందువల్ల ఆపద్ధతి మానివేసి కంపెనీవారే అమరకం చెయ్యడం ప్రారంభించారు. 1822 లో చెన్నపట్నంగవర్నరు మన్రోగారు సర్కారులో పర్యటనంచేసి అక్కడ కనబడే లోపాలను సూచించారు.

అనేక కారణాలవల్ల జిల్లా పరిస్థితులు పాడైనవి. 1832లో పెద్ద కరువు వచ్చింది. 1839 లో ఉప్పెన వచ్చింది. మచిలీబందరు జిల్లా రివిన్యూవసూలు పడిపోయింది. అంతట ఈ జిల్లావ్యవహారాలను గురించి విచారించడానికి సర్ హెన్రీ మాంటో మెరీగారిని నియమించగా ఆయన 1844 లో ఒకనివేదిక వ్రాశారు. ఇలాగే గుంటూరుజిల్లాను

విజయగోపాలదేవును విచారణపూర్తి అయ్యే వరకూ మచిలీపట్నంలో నిర్బంధించివుంచారు. ఈస్థితిలో మంగపతిదేవుగారు జమీందారీ లెక్కలను చూపించకుండాను బకాయి చెల్లించకుండాను వుపేక్షించాడు. అందు

ల్ల మంగపతిదేవును పట్టుకోవలసినదని రివిన్యూబోర్డువారు వుత్తర్వుచేశారు. మంగపతిదేవుకుశ్చర్యలనుగురించి వ్రాస్తూ జమీందారీలో గూటాలప్రాంతాన్ని మళ్లీ అతని తమ్మునికి కివ్వడానికి కలెక్టరు పైవారికి వ్రాశాడుగాని డైరక్టర్లు దీనికి ఒప్పుకోలేదు. రివిన్యూబోర్డువారు మంగపతిదేవు తమ్ముణ్ణి వదిలిపెట్టవచ్చు నన్నారుగాని అతణ్ణి పోలవరానికి దూరంలో వుండేటట్లు చూస్తున్నారు. అంతట అతణ్ని రాజమహేంద్రవరంలో వుండమన్నారు. నెలకి 100 వరహాల పింఛను ఇచ్చారు.

మంగపతిదేవుగారి వ్యవహారం బాగాలేదు. అతడుచేసిన వాగ్దానంప్రకారము బకాయి చెల్లించలేదు. అందువల్ల అతనిని వెంటనే పట్టుకోవలసినదనిన్ని భూములమీద పంటను జప్తుచేయవలసినదనిన్నీ బోర్డువారు కలెక్టరుకు వుత్తర్వుచేశారు. ఈ వుత్తర్వులు రాగానే మంగపతిదేవు తనను వదలిపెడితే 16000 వరహాలు చెల్లించి తాను ఎక్కడకీ పారిపోకుండా పూచీకత్తు నిచ్చి బకాయి రెండేళ్లలో చెల్లిస్తా నన్నాడు. కంపెనీవారిందుకు ఒప్పుకున్నారు.

ఈస్థితిలో మంగపతిదేవుగారితమ్ముడు విజయగోపాలదేవుగారు రాజమహేంద్రవరంనుంచి పరారిఅయి మన్యంలో రంపకి పారిపోయి పోలవరానికిపైన గోదావరికి అవతలఒడ్డునవున్న లింగారెడ్డి అనే కొండ రాజ్యంలో దాక్కొన్నారు. విజయగోపాలదేవుగారిని కొందరు గ్రామస్థులు పితూరీ చేయవలసినదని ప్రోత్సహించగా మొదట చెయ్యలేదుగాని లింగారెడ్డిన్ని కలిదిండి తిమ్మరాజుగారున్నూ మెల్లగా అతన్ని ప్రోత్సహించి అందరూ కలసి పోలవరం జమీందారీలో రెండుగ్రామాలను కొల్లగొట్టారు.

అంతట ఈ పితూరీని సాకుగా పెట్టుకొని మంగపతిదేవుగారు తన బకాయిని చెల్లించకుండా వుండడానికి ప్రయత్నించాడుగాని కంపెనీవారు కఠినంగా మందలించగా బాకీయిస్తానని పైకి చెప్పుతూనే కాలహరణం చేశాడు. ఈ సందులో 12880వరహాలు బాకీరద్దు చేయించుకోవాలని అతనివ్యూహం. రాజమహేంద్రవరానికి రాకుండా మొఖం చాటువేశాడు. పితూరీదారులతో చేరుతానని బెదిరించాడు. వెంటనే మంగపతిదేవు కోరినకోరికలు నిరాకరించినట్లు తెలిపితే అతడు పితూరీదార్లతో చేరుతాడని కలెక్టరు సైనికసహాయం సిద్ధపరచడానికి పూనుకున్నాడు. కంపెనీసైన్యాలు పోలవరంకోటను పట్టుకున్నవిగాని జమీందారు పారిపోయాడు. కోటను నేలమట్టం చేశారు. ఆయనను పట్టియిచ్చినవారికి 10 వేల రూపాయ లిస్తామని ప్రకటించారు.

కంపెనీసైన్యాలు మళ్లీ జమీందారును పట్టుకోవడానికి బైలుదేరినవి. దారిలో లింగారెడ్డిగారి గ్రామాలను నాశనం చేశారు. రంపగ్రామాలవారు తిరుగబడకుండా కొత్తపల్లెలో ఒక సైనికదళం వుంచారు. రంప పితూరీదార్లలో ప్రముఖుడైన "పండుదొర" కంపెనీవారిసైన్యాలమీదికి వచ్చి పోలవరానికి అవతల వారిదారిని అరికట్టాడు. ఈలోపుగా విజయగోపాలదేవుగారు రేకపల్లినుంచి వచ్చి కంపెనీవారికి లోబడ్డారు. మంగపతిదేవుగారు తనతో వుత్తరప్రత్యుత్తరాలు జరిపి పితూరీకి ప్రోత్సహించినట్లు ఒప్పుకొన్నారు. మంగపతిదేవుగారి యింకొక తమ్ముడైన రెడ్డినరసింహదేవుగారిని కంపెనీ సైన్యాలు పట్టుకున్నవి. అంతట పోలవరం జమీందారీభూములకు 42698 వరహాలకు

శిస్తు నిర్ణయంచేశారు. ఎస్టేటును లక్ష్మీనారాయణదేవుగారి రనే దూరపుబంధువుకిచ్చారు.

శాశ్వతఫైసలా

1802-3 మధ్య శాశ్వత ఫైసలాజరిగి జమీందారులు చెల్లించవలసిన పేష్కషును నిర్ణయిస్తూ వారికి సనదు లివ్వబడినవి. కంపెనీ గవర్నమెంటు భూములనుకూడా 1000-5000 వరహాలు వచ్చే భాగాలుగా విభజించి నుత్తకిచ్చేవారు. శాశ్వతఫైసలా చేసిన తరువాత 10 సంవత్సరాలదాకా కలెక్టర్ల స్వంత అజమాయిషీ కింద వుండే భూములు లేవుగాని తరువాత యిజారాదార్లు సరిగా సొమ్ము యివ్వనందువల్ల ఆపద్ధతి మానివేసి కంపెనీవారే అమరకం చెయ్యడం ప్రారంభించారు. 1822 లో చెన్నపట్నంగవర్నరు మన్రోగారు సర్కారులో పర్యటనంచేసి అక్కడ కనబడే లోపాలను సూచించారు.

అనేక కారణాలవల్ల జిల్లా పరిస్థితులు పాడైనవి. 1832లో పెద్ద కరువు వచ్చింది. 1839 లో ఉప్పెన వచ్చింది. మచిలీబందరు జిల్లా రివిన్యూవసూలు పడిపోయింది. అంతట ఈ జిల్లావ్యవహారాలను గురించి విచారించడానికి సర్ హెన్రీ మాంటో మెర్కీగారిని నియమించగా ఆయన 1844 లో ఒకనివేదికను వ్రాశారు. ఇలాగే గుంటూరుజిల్లాను గురించి కూడా విచారణచేశారు. అంతట జిల్లాపరిపాలనలో కొన్ని సంస్కరణలు చేయదలచి 1849 లో సర్ వాల్టర్ ఎలియట్ గారిని ఉత్తర సర్కారుల కమీషనరుగా నియమించారు.

(Godavari District Manual-Morris.)